క్లుప్తంగా

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక



శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి రనిక రత్న కుమార్ దంపతుల కూతురు మన్విత హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైంది. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఆమె అర్హత సాధించింది. ఈ సందర్భంగా మన్వితను నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్, ఎంపీటీసీ బత్తికి రజిని సత్యనారాయణ బొమ్మకంటి ఆనందం, రాజేందర్, నాగరాజు, కుమార్, నరేశ్, శ్రీకాంత్, సురేశ్ అభినందించారు.

మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక



ఆత్మకూరు : మేరు కుల సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామగిరి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల రమేశ్, ఉపాధ్యక్షులుగా తాళ్ల శ్రీనివాస్, రామగిరి అశోక్, తాళ్ల వెంకటేశ్వర్లు, సోమ రమేశ్, రాయబారపు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కొట్టూరి సాంబయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడారు. మేర కులస్థులందరికీ రూ.లక్ష ఆర్థికసాయం అందించాలని, టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మేరు కుల వృత్తిని ఇతర కులాల ప్రజలు చేపట్టకుండా నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎన్నికైన వారికి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ నియామక పత్రం అందజేశారు.

22న సర్వసభ్య సమావేశం

ఎల్కతుర్తి : ఈనెల 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తూర్పాటి సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని సూచించారు. మండల అభివృద్ధిపై శాఖల వారీగా సమీక్షించనున్నట్లు వివరించారు.

సీపీని కలిసిన పోలీస్ అధికారులు

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీపీని కలిసిన వారిలో కాజీ పేట ట్రాఫిక్ సీఐ కె.సుజాత, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ సువర్ణ, రాయపర్తి ఎస్సై విజయకుమార్ ఉన్నారు. సీపీ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఎక్సైజ్ సీఐని కలిసిన గౌడ సంఘం సభ్యులు

మడికొండ: కాజీపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వేముల చంద్రమౌళిని మడికొండ గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజన్‌బాబు, మాచర్ల సారంగపాణి, బైరి సాంబ రాజు, మునిగాల రాజు ఉన్నారు.

అంబాల ప్రశాంత్‌కు డాక్టరేట్



హన్మకొండ: హనుమకొండ ప్రశాంత్‌నగర్‌కు చెందిన అంబాల ప్రశాంత్‌కు మలేషియాకు చెందిన ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. కేస్మండ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో పార్ట్‌నర్‌షిప్‌గా ఉండి నేషనల్ టెక్నాలాజికల్ అసోసియేషన్‌చే ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ గుర్తింపు పొందింది. యేసు క్రీస్తు జననం, జీవిత చరిత్రపై చేసిన అధ్యయనానికి, ప్రశాంత్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ఆఫ్ మినిస్ట్రీ ప్రకటించినట్లు ఇంటర్నేషనల్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అకాడమిక్ డీన్ రాజన్ గోపాలన్, జనరల్ సెక్రటరీ డాక్టర్ అనిష్ ఎస్.ఆర్ తెలిపారు.

లక్ష పూలతో అలంకరణ

కాజీపేట: 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలో కొలువుదీరిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం లక్ష పూలతో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు శని త్రయోదశిని పురస్కరించుకుని గణపతి హోమంతో పాటు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. వడమాల, తమలపాకులతో మాలలు, లక్ష పూలతో అలంకరణ చేశారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ఎల్కతుర్తి : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు వంటవార్పు నిర్వహించి సంఘీభావం తెలిపారు. అనంతరం తోట భిక్షపతి మాట్లాడారు. కార్మిక చట్టంలో పొందుపర్చిన కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలివ్వడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్రి శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, నాయకులు మంచాల తిరుపతి, ఆదరి శ్రీనివాస్, శనిగరం రాజ్‌కుమార్, లక్ష్మణ్, రవీందర్‌రావు, వెంకటేశ్వర్లు, సునీల్, రమేశ్, కుమారస్వామి, కోమల, స్వరూప, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె సందర్భంగా రోడ్డుపైనే వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకుడు గబ్బెట



ఎల్కతుర్తి : వంటావార్పులో జీపీ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు

యాకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తూరి ఏసోబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండేటి రవి, నాయకులు బొక్కల సురేందర్, మాదాసు సంజీవ, గబ్బెట రాము, నేరటి కుమార స్వామి, కొండేటి యాకయ్య, కట్కూరి చిరంజీవి, బొక్కల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత

శాయంపేట : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా నాయకుడు జక్కు రాములు మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీపీ ఉద్యోగ కార్మికుల సమస్యలు



ఐనవోలు : రోడ్డుపైనే భోజనాలు చేస్తున్న జీపీ ఉద్యోగ కార్మికులు



శాయంపేట : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జీపీ సిబ్బంది

పరిష్కారం అయ్యే వరకు విధులు బహిష్కరించి సమ్మె కొనసాగిస్తామన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది అకినపెల్లి యాకయ్య, కొలగాని రమేశ్, బాసాని రమేశ్, సూర్యప్రకాశ్, రాజు, సదానందం, లింగమూర్తి, రవి, లక్ష్మి, సరోజన, గీత, సంతోష తదితరులు పాల్గొన్నారు.

భూవివాదంలో ముగ్గురిపై అట్రాసిటీ కేసు

దామెర : మండలంలోని ఊరుగొండలో నెలకొన్న భూవివాదంపై అదే గ్రామానికి చెందిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. దుర్గంపేట్‌కు చెందిన కూనమల్ల జ్యోతి, కూనమల్ల చంద్రయ్య, కూనమల్ల రవీందర్, కూనమల్ల శివయ్య, కూనమల్ల చంద్రయ్యలకు సర్వే నంబర్ 319బీలో ఒక్కొక్కరికి ఎకరం చొప్పున భూమి ఉంది. ఇందులో ఒక్కో ఎకరం నుంచి 8 గుంటలు చొప్పున ఎకరం భూమిని ఊరుగొండకు చెందిన బొల్లు సత్యనారాయణరెడ్డి, బొల్లు సాయిరెడ్డి, బొల్లు సమ్మిరెడ్డి అక్రమంగా పట్టా చేసుకొని వరంగల్‌కు చెందిన వ్యక్తులకు అక్రమంగా విక్రయించారు. తమ భూముల్లో వేసుకున్న పంటను చెడగొట్టడంతోపాటు స్తంభాలను తొలగించి ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారు. ప్రశ్నించిన బాధితులను కులం పేరుతో దూషించడంతోపాటు దాడి చేయడా



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శివరామయ్య

నికి ప్రయత్నించారు. తప్పుడు పత్రాలు సృష్టించి, తమను కలంపేరుతో దూషించారంటూ జ్యోతి ఫిర్యాదు చేయగా ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. తప్పుడు పత్రాలు సృష్టించేందుకు సహకరించిన రెవెన్యూ అధికారుల పైనా చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. ఆయన వెంట శాయంపేట సీఐ శ్రీనివాసరావు ఉన్నారు.

భూవివాదంపై ఏసీపీ క్షేత్రస్థాయి విచారణ

దామెర : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నెలకొన్న భూవివాదంపై పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య శనివారం విచారణ చేపట్టారు. సింగరాజుపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 170 బీ, సీ, డీల్లోని సుమారు 6 ఎకరాల భూమికి సంబంధించి వెంకటాపూర్ గ్రామానికి చెందిన అడ్డగూడు సదానందం, సింగరాజుపల్లి గ్రామానికి చెందిన దళితుల మధ్య కొద్ది రోజులుగా వివాదం కొనసాగుతుంది. సదాశివుని కుటుంబంపై దళితులు దాడి చేశారని, సదాశివుడు తమను కులం పేరుతో దూషించాడని ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఏసీపీ శివరామయ్య వివాదంలో ఉన్న భూమిని, సంబంధిత పత్రాలు పరిశీలించారు. అనంతరం గొడవ జరిగిన తీరుపై ఇరువర్గాలను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ



విచారిస్తున్న ఏసీపీ శివరామయ్య

సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. భూవివాదాలు తలెత్తినప్పుడు సామరస్యంగా ఓపికతో పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. గొడవలకు దిగి కేసుల పాలు కావద్దని సూచించారు. ఆయన వెంట శాయంపేట సీఐ శ్రీనివాసరావు, తదితరులున్నారు.

బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ఆత్మకూరు : మండలంలోని కామారం, పెంచికలపేట గ్రామాల నడుమ చేపట్టిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి కోరారు. ఆ బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం ఆయన ఆధ్వర్యంలోని బృందం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రధానమంత్రి సడక్ యోజనలో భాగంగా చేపట్టిన బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి

అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు గట్టు వేణు, వెల్దె సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితేనే ఉజ్వల భవిష్యత్

ధర్మసాగర్ : ప్రణాళికతో చదివితేనే ఉజ్వల భవిష్యత్‌కు బాటలు పడతాయని మండలంలోని మల్లక్‌పల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి భీంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (డీఎస్పీ) తెలిపారు. ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు శనివారం ఆయన సుమారు రూ.20 వేలు విలువైన టైలు, బెల్టులు, ఐడీ కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి.పరమేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. తాను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు సాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యార్హతలు, విశేష అనుభవం కలిగిన ఉపాధ్యాయులున్న క్రమంలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సదుపాయాలను వినియోగించుకుని చదువుల్లో రాణించాలని సూచించారు. అనంతరం హెచ్‌ఎం పరమేశ్వర్ మాట్లాడారు. శ్రీనివాస్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సోమనాథం, వైస్ చైర్మన్ అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

హన్మకొండ: ఆగస్టు రెండో వారంలో జరిగే మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి కోరారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత సాధించుకునే దగ్గరలో ఉందన్నారు. సమావేశంలో నాయకులు గంగా రపు శ్రీనివాస్ మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ, మురళి మాదిగ, కిరణ్ మాదిగ, ప్రతాప్ మాదిగ, కళ్యాణ్ మాదిగ పాల్గొన్నారు.

'బిట్స్'లో బోనాలు



పరకాల : పట్టణంలోని బిట్స్ పాఠశాలలో విద్యార్థులు బోనాలు పండుగను శనివారం వేడుకగా నిర్వహించారు. సంప్రదాయక దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో, పోతురాజు వేషధారణతో సందడి చేశారు. ఆహూతులను ఆకట్టుకున్నారు. తొలుత పాఠశాల ఆవరణలో మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తర్వాత బోనాలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్న తరుణంలో బిట్స్ స్కూల్ విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో బిట్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మహంకాళి అమ్మవారికి..

పరకాల : నేడు (ఆదివారం) పట్టణంలో మహంకాళి అమ్మవారికి బోనాల వేడుకలు నిర్వహించనున్నట్లు శ్రీశ్రీ మహంకాళి ఆలయ చైర్మన్ మోరె సదానందం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి ఆలయ చైర్మన్ ఇంటి నుంచి బోనాలు వైభవంగా ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

19న మొహర్రం ప్రారంభం

ఖిలా వరంగల్ : ఖిలావరంగల్ మధ్యకోటలో ఈనెల 19న నుంచి మొహర్రం కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. పీరీలను ప్రతిష్ఠించి పూజించే చావడీల(అశ్రుఖానా)ను బల్దియా అధికారులతో కలిసి మేయర్ సుధారాణి సందర్శించారు. కార్పొరేటర్లు ఉమ, సువర్ణ పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కేయూలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ మాట్లాడారు. ఉన్నత విద్యామండలి ముట్టడికి వెళ్లిన వారిని అరెస్టు చేయటం సరి కాదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ కో చైర్మన్ జె.చందులాల్, కోకన్వీనర్ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు నాగయ్య. బాధ్యులు మధుకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ జి.సాంబరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పింజర్ల, హనుమకొండ బస్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని పేర్కొన్నారు.

జెండా ఆవిష్కరణ

మడికొండ: మడికొండ సబ్‌స్టేషన్ వద్ద టీఆర్‌వీకేఎస్ యూనియన్ జెండాను శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జాన్సన్ ఆవిష్కరించి మాట్లాడారు. టీఆర్‌వీకేఎస్ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరేంద్రపాల్, హరిప్రసాద్, సెక్రటరీ బి.ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గులాం రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5, 6వ తేదీల్లో కరాటే పోటీలు

వరంగల్ అర్బన్ : ఆగస్టు 5, 6వ తేదీల్లో జాతీయ కరాటే పోటీలు వరంగల్‌లో నిర్వహించనుండడం అభినందనీయమని గ్రేటర వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి అన్నారు. 8వ జాతీయస్థాయి షోటోఖాన్ కరాటే పోటీల వాల్‌పోస్టర్లను వరంగల్‌లోని బల్దియా ఇండోర్ స్టేడియంలో శనివారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కరాటే క్రీడకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన మేరకు నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఏటా అన్ని హైస్కూళ్ల విద్యార్థినిలకు ఉచితంగా మూడు నెలల పాటు శిక్షణ కరాటేలో శిక్షణ ఇప్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో గురు షోటోఖాన్ కరాటే అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ఊరుగొండ చంద్రశేఖర్, వరంగల్ జిల్లా షోటోఖాన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా, మాస్టర్ సోమ శ్రీధర్, బైరి మహేందర్, తూముల పరమేష్, శ్రీనాథ్, యాసీన్, మాస్టర్ వినయ్, రిటైర్డ్ ఫిజి కల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకుడు గుండు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులను ఉపేక్షించేది లేదు

● వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

ఐనవోలు : అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలోని పున్నేలు గ్రామంలోని రంగసముద్రం, బాబాయి కుంట చెరువుల నుంచి అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 10 మీటర్ల లోతు వరకు మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తున్నారంటూ రైతులు ఎమ్మెల్యే రమేశ్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. పున్నేలు, పంథిని పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా వెంచర్‌లు చేస్తూ అక్రమ మొరం దందాకు తెరలేపారని చెప్పారు. లోతుగా మట్టి తవ్వడంతో చెరువు నిండి తూముకు నీరు వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోయారు. చెరువు శిఖం భూమి కాల్వకు అడ్డంగా గోడ నిర్మించారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న అధికారులతో ఎమ్మెల్యే అత్యవసర సమావేశం నిర్వ



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్

హించి పరిస్థితిని సమీక్షించారు. అక్రమార్కులపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ఫిర్యాదు, ఉన్నతాధికారుల సూచనల మేరకు మైనింగ్ శాఖ ఏడీ ఈనెల 18న ఉదయం 10.30 గంటలకు సంయుక్త ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్‌కు రావాలని కోరుతూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు నోటీసు ఇచ్చారు.

అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయొద్దు

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయొద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులకు స్పష్టం చేశారు. హనుమకొండలోని తన నివాసంలో ఆ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించాలని సూచించారు. నీటి సరఫరాలో ఎదురయ్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఇబ్బందులను ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు. లీకేజీలకు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్లను, ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) వెంకట్రాంరెడ్డి, డీఈలు వేణుగోపాల్, చంద్రు నాయక్, ఎంపీపీలు మార్క సుమలత రజనీకర్, కాగితాల శంకర్, జెడ్పీటీసీలు కక్కెర్ల రాధిక రాజు, గరిగె కల్పన కృష్ణమూర్తి, శంకర్ పాల్గొన్నారు.

ప్రేమ్‌కుంట కబ్జాకు రియల్టర్ల కుట్ర

ధర్మసాగర్ : మండలంలోని ఉనికిచర్ల గ్రామంలోని ప్రేమ్‌కుంట కబ్జాకు రియల్టర్లు కుట్ర చేస్తున్నారని ముదిరాజ్ సంఘం నాయకుడు దువ్వ నవీన్ తెలిపారు. కుంట ఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. ఉనికిచర్ల గ్రామ శివారులో సర్వే నంబర్ 124, 125ల్లోని ప్రేమ్‌కుంటను నమ్ముకుని కొన్నేళ్లుగా గ్రామానికి చెందిన దాదాపు 280 మంది ముదిరాజ్ కుటుంబ సభ్యులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కొద్దిరోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రేమ్‌కుంటపై కన్నేసి కబ్జాకు పాల్పడి కుంటను పూడ్చి చదును చేసి ప్లాట్లు చేయడానికి యత్నిస్తున్నారని చెప్పారు. చెరువులను, కుంటలను కబ్జా చేసి గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజ్ కుటుంబాలను బజారున పడేస్తున్నారని మండిపడ్డారు. చెరువు మత్తడిని పూడ్చినట్టు గతంలో ఫిర్యాదు చేసినా తహసీల్దార్ పట్టించుకోలేదని చెప్పారు. ఇదే చెరువు శిఖం భూమిని



ఆందోళన చేస్తున్న ముదిరాజ్ కుటుంబాలు

నాలాగా కన్వర్షన్ చేసి ఇచ్చారని తెలిసిందన్నారు. ఈ క్రమంలో ముదిరాజ్ కులస్తులు ఆందోళనలకు సిద్ధమౌతున్నారని తెలిపారు. భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందచేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి రాజ్‌కుమార్, నాయకులు దువ్వ శ్రీకాంత్, దువ్వ శేఖర్, పిట్టల స్వామి, బైరి రవీందర్, కేశబోయిన వెంకటస్వామి, బైరి రాకేష్ ఖన్నా, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంఈఓలతో స్కూళ్లు అధ్వానం

● ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

పరకాల : ఇన్‌చార్జ్ ఎంఈఓలతో స్కూళ్లు అధ్వానంగా తయారయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, ఎంఎస్ఎఫ్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ హేమంత్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ్, హేమంత్ మాట్లాడారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల రూపంలో భారీగా దండుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, ఇతరత్రా సామగ్రి విక్రయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి, ఇతర అనేక సమస్యలు నెలకొన్నాయని వివరించారు. పూర్తిస్థాయి ఎంఈఓలు లేకపోవడంతో ఇన్‌చార్జ్‌లు విధి నిర్వహణలో సమయం సరిపోక పాఠశాలలను తనిఖీ చేయడంలో, వసతులు కల్పించడంలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ క్రమంలో పూర్తిస్థాయి ఎంఈఓలను నియమించాల్సిన



నిరసన తెలుపుతున్న నాయకులు

బాధ్యత ప్రభుత్వం మీదే ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయి ఎంఈఓలను నియమించడంతోపాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని, ఇష్టారీతిన నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలన్నిటినీ 'మన ఊరు–మన బడి' కింద చేర్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులకు సమీకరించి అవగాహన కల్పించి చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, బొచ్చు నితిన్, ఎంఎస్ఎఫ్ నాయకులు సాయితేజ, అర్చన, ప్రసన్న, హేమలత, మమత, రజని తదితరులు పాల్గొన్నారు.

23న మెగా జాబ్‌మేళా

హన్మకొండ: నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 23న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఆయా కంపెనీల ప్రతినిధులతో కలిసి రాకేశ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా వరంగల్ నుంచి దాదాపు 20 వేల మంది డిగ్రీ పూర్తి చేసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు, వివిధ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడేలా ఈ–క్లాసెస్ యాప్‌ను అందించామన్నారు. 50 పైగా కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగులు జాబ్‌మేళాను వినియోగించుకోవాలని కోరారు. వివరాల కోసం సెల్ నంబర్ 8074966782, 9059102521ల్లో సంప్రదించాలని కోరారు.